# కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు

- ఆ పార్టీలు ప్రజల గురించి ఆలోచించవు
- చెప్పినవి చెప్పినట్లు చేసేది బీఆర్ఎస్సే..
- నల్లకుంటలో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్



నల్లకుంటలో ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని దండం పెడుతున్న కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ కాచిగూడ, నవంబర్ 18: కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెప్పినవి చెప్పినట్లు చేసేది బీఆర్ఎస్సే అన్నారు. కొత్త కథలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్ముదామా? అన్నది ఆలోచించాలని కోరారు. ఆ రెండు పార్టీలు ప్రజల సంక్షేమాన్ని ఎప్పుడూ ఆలోచించవని విమర్శించారు. నల్లకుంట డివిజన్‌లోని ఫీవర్ దవాఖాన లేన్, స్ట్రీట్ నంబర్ 13, 14, శంకరమఠం కూరగాయల మార్కెట్, బజాజ్ ఎలక్ట్రానిక్స్ గల్లీ తదితర ప్రాంతాలలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, సీనియర్ నాయకులు బిల్డర్ ప్రవీణ్, పాక చందర్, మాజీ కార్పొరేటర్ వనం రమేష్, జి.ప్రదీప్‌రావు, కిషన్‌రావు తదితరులతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించి మరోసారి తనను గెలిపించాలని అభ్యర్థించారు. స్ట్రీట్ నెంబర్ 13, 14లో తాను చేసిన అభివృద్ధి పనులను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు కత్తుల సుదర్శన్‌రావు, భాస్కర్‌గౌడ్, సీహెచ్ మోహన్, నవీన్, ప్రదీప్, శరత్, నిఖిత, బొజ్జ రాజు, సతీశ్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.



రెడ్డికాలేజీలైన్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ తదితరులు


అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా కారు దూసుకుపోతుంది. అంబర్‌పేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా...రెండవసారి అవకాశం ఇవ్వండి మరింతగా అభివృద్ధి చేస్తానని అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాచిగూడలోని విక్రమ్‌నగర్, కిశోర్‌టాకీస్‌లైన్, రెడ్డికాలేజీలైన్ తదితర ప్రాంతాల్లో కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేరు మాట్లాడుతూ.. నా కంఠంలో ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానని, మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వారి జీవితాల్లో వెలుగులు నింపడంతో కాలేరును మరోసారి గెలిపించుకుని తీరుతామని స్థానిక ప్రజలు హామీ ఇస్తున్నా రు. నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌళిక సదుపాయాల కల్పనలో అత్యంత ప్రాధాన్యత కల్పించామని, అందుకు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కాలేరు వెంకటేశ్ విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. బిల్డర్ ప్రవీణ్, రాంచందర్‌రాజు, సునీల్‌బిడ్లాన్,అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, డాక్టర్ శిరీషాయాదవ్, ఓం ప్రకాశ్ యాదవ్, కె.సదానంద్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, శేషుపేరి, బి.కృష్ణాగౌడ్, ఎల్.రమేశ్, మహేశ్‌కుమార్, శ్రీకాంత్‌యాదవ్, శాంతి, ప్రతిభ, తుమ్మల నర్సింహారెడ్డి, అశోక్, పాండురంగ, పట్టూరి సతీశ్, మహేందర్, క్రాంతి, శ్రీకాంత్‌ముదిరాజ్, శ్రీశైలం, ఆంటోని, నర్సింగ్‌బాబు, వెంకటేశ్ పాల్గొన్నారు.



నల్లకుంట కూరగాయల మార్కెట్‌లో ఎన్నికల మ్యానిఫెస్టోను అందజేస్తున్న కాలేరు వెంకటేశ్



విక్రమ్‌నగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు మంగళహారతులు పడుతున్న మహిళలు



కాలనీ వాసులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న కాలేరు వెంకటేశ్



గోల్నాకలో ఎన్నికల ప్రచారంలో కాలేరు సతీమణి కాలేరు పద్మ



## కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ప్రచారం..

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కోరుతూ డివిజన్‌లోని చెప్పల్‌బజార్, మహాలక్ష్మి మిల్క్‌బూత్‌లైన్, తదితర బస్తీలలో శనివారం కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్ ప్రచారం నిర్వహించారు. కాలేరు వెంకటేశ్ అంబర్‌పేట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశాడని ఆయన అన్నారు. నలుగున్నర ఏండ్లలోనే అంబర్‌పేటలోని అన్ని రంగాలను అభివృద్ధి చేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్మ, శ్రీశైలం, శాంతి, ప్రతిభ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. - కాచిగూడ, నవంబర్ 18

## పుస్తక ప్రదర్శన ప్రారంభం..



బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలోని నవ తెలంగాణ పబ్లిషింగ్ బుక్‌హౌస్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నుంచి పుస్తక ప్రదర్శను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో రోహిణి హాజరై ప్రదర్శననుప్రారంభించారు. పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్ వాసు, భిక్షమయ్య, ధనలక్ష్మి, సిద్ధు, ఆస్మా బేగం, సత్యవతి, సుభాషిని పాల్గొన్నారు. - చిక్కడపల్లి, నవంబర్18

## పురుషుల దినోత్సవం పుస్తకావిష్కరణ ..



కల్యాణి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి గానసభ లలిత కళా వేదికలో ప్రముఖ రచయిత నోరి రఘురామమూర్తి రచించిన పురుషుల దినోత్సవం, డోంట్ వర్రీ బీ హ్యాపీ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకుడు తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రముఖ జర్నలిస్టు ఎస్వీ సూర్యప్రకాశ్‌రావు అధ్యతన జరిగిన ఈ కార్యక్రమంలో కవి గంటా మనోహర్‌రెడ్డి, రాధాకుసుమ, మంజుల, కల్యాణి కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు నోరి రఘురామమూర్తి పాల్గొన్నారు. - ముషీరాబాద్, నవంబర్ 18

## ఆమె నవల ఆవిష్కరణ..

ముషీరాబాద్, నవంబర్ 18: జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్, శ్రీ లలిత కళా స్రవంతి సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో సినీ సంగీత విభావరి, ఆమె నవల, భక్తి గీతాల అల్బం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గాయనీ, గాయకులు శారద, నిర్మల, కృష్ణకుమార్, సుబ్బిరెడ్డి, ప్రభాకర్, జగదీశ్, శ్రీరాంమూర్తి, రుద్రారెడ్డి, కృష్ణమూర్తి, రమేశ్ తదితరులు ఆలపించిన మధుర గీతాలు శ్రోతలను అలరించాయి. సంఖ్యా శాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె, భక్తి గీతాలను ఆవిష్కరించారు.

## ఓటరు స్లిప్పుల పంపిణీ..



ఓటరు స్లిప్పుల పంపిణీని పరిశీలిస్తున్న అంబర్‌పేట రిటర్నింగ్ అధికారి అపర్ణ

అంబర్‌పేట, నవంబర్ 18: అంబర్‌పేట నియోజకవర్గంలో ఇంటింటికీ ఓటరు స్లిప్పుల కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి అపర్ణ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మారుతి దివాకర్‌లు శనివారం పరిశీలించారు. నియోజకవర్గంలోని అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్‌లో ఆమె స్లిప్పుల పంపిణీ ఎలా జరుగుతుందని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి ఓటరు స్లిప్పులు వస్తున్నాయని ప్రజలు చెప్పడం జరిగిందన్నారు.

## రైల్వేస్టేషన్‌లో వృద్ధురాలు అదృశ్యం

కాచిగూడ, నవంబర్ 18: కాచిగూడ రైల్వేస్టేషన్‌లో వృద్ధురాలు అదృశ్యమైంది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా ఫారుక్‌నగర్ ప్రాంతానికి చెందిన మణెమ్మ(60)తన సోదరి నాగమ్మతో కలిసి ఈ నెల 10వ తేదీన భిక్షాటన కోసం కాచిగూడ రైల్వేస్టేషన్‌కు వచ్చింది. అక్కడే పడుకుని మధ్యాహ్నాం నుంచి మణెమ్మ కన్పించకపోవడంతో కలతచెందిన సోదరి నాగమ్మ రైల్వేస్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శనివారం కాచిగూడ రైల్వేస్టేషన్‌లో కుమారుడు జహంగీర్ ఫిర్యాదు చేశాడు. కుమారుడు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపారు.